

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## సచివాలయ కార్యదర్శులపై కమిషనర్ ఆగ్రహం



**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 24, ప్రభాతవార్త:** నగరపాలక సంస్థ పరిధిలోని 32/1 సంజయ్ గాంధీనగర్, 32/3 వెంగళరావు నగర్ సచివాలయ కార్యదర్శుల విధి నిర్వహణ తీరుపై కమిషనర్ డి.హరిత ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయ సందర్శనలో భాగంగా గురువారం ఆయా సచివాలయాలను తనిఖీ చేసిన కమిషనర్ మధ్యాహ్న సమయంలో సిబ్బంది అందుబాటులో లేనట్లు గుర్తించారు. ప్రతి రోజూ మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల సమయంలో స్పందన అర్జీలు స్వీకరించేందుకు కేటాయించామని, ప్రతి ఒక్క కార్యదర్శి తప్పనిసరిగా కార్యాలయంలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రభుత్వం సూచించిన డ్రెస్ కోడ్ యూనిఫామ్ ధరించని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసి ఒక రోజు జీతం కోత విధించాలని కమిషనర్ ఆదేశించారు. అనంతరం సచివాలయాల్లోని రికార్డులు పరిశీలించి వివిధ సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు.

## రాష్ట్ర స్థాయి పాలిటెక్ ఫెస్ట్‌లో కావలి కళాశాల 4 ప్రాజెక్టులు ప్రదర్శన




**కావలి రూరల్, నవంబరు 24 ప్రభాతవార్త** విజయవాడ లబ్బీపేటలోని ఎస్ఎస్ కన్వెన్షన్ హాల్లో జరుగుతున్న రాష్ట్ర స్థాయి పాలిటెక్ ఫెస్ట్‌లో కావలి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు చెందిన నాలుగు ప్రాజెక్టులు ప్రదర్శించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.సుశీల్‌కుమార్ ప్రియ తెలిపారు. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ సెక్షన్ నుండి ఈ నాలుగు ప్రాజెక్టులు ప్రదర్శించారని తెలిపారు. ఈ ప్రదర్శనలు మూడు రోజుల పాటు జరుగుతాయని ఆయన తెలిపారు. ఇటీవల కావలి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన నెల్లూరు రీజనల్ పాలిటెక్ ఫెస్ట్‌లో విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలతో ప్రైవేట్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల నుండి 18 నమూనాలు రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. వీటిలో కావలి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు తయారు చేసిన నాలుగు నమూనాలు రాష్ట్ర స్థాయిలో ప్రదర్శించడం చాలా సంతోషంగా వుందని తెలిపారు. వీరి ప్రదర్శనలకు రాష్ట్ర స్థాయిలో బహుమతులు సాధించి విజయంతో రావాలని ఆయన విద్యార్థులను కోరారు.

## దాడి విషయమై కేసు నమోదు

**చేజర్ల,నవంబర్24ప్రభాతవార్త:**చేజర్ల మండలం బిల్లుపాడుకు చెందిన బిల్లుపాటి లక్ష్మమ్మ పై దాడి చేసిన కేసుకు సంబంధించి 8మందిపై కేసు నమోదు చేసినట్లు చేజర్ల ఎస్ఐ మరిడినాయుడు తెలిపారు. గ్రామంలోని స్థలం విషయమై ఇరువురి మధ్య వివాదం జరిగి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన విషయం విదితమే. ఈవిషయమై లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు 8మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## పీఆర్ ఎస్ఈగా అశోక్‌కుమార్

**నెల్లూరు అర్బన్, నవంబరు 24, ప్రభాతవార్త:** పీఆర్ ఎస్ఈగా కాకినాడలో విధులు నిర్వర్తిస్తున్న పి.అశోక్‌కుమార్‌ను నియమిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీఎంఐడీసీ కాకినాడలో పని చేస్తున్న అశోక్‌కుమార్‌ను జిల్లా పీఆర్ ఎస్ఈగా బదిలీ చేశారు. జిల్లా ఎస్ఈగా పని చేస్తున్న సుబ్రహ్మణ్యంను కాకినాడకు బదిలీ చేశారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**వెంకటాచలం, నవంబరు 24 ప్రభాతవార్త** రైతుల సంక్షేమం కోసం రాజీ లేకుండా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కీలక పాత్ర పోషిస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధిలోని రామదాసుకండ్రికలో చెరువును పరిశీలించి నీటిని విడుదల చేశారు. రామదాసుకండ్రిక గ్రామస్తుల దశాబ్దాల కల నెరవేర్చామని ప్రతిపక్ష శాసనసభ్యులుగా వున్నప్పటి నుంచి రైతులు కాలువ నిర్మాణం కోసం అనేక మార్లు తమ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. ఎన్నో అడ్డంకుల్ని ఎదుర్కొని రామదాసు కండ్రిక, ఇమిడేపల్లి, జంగాలపల్లి రైతులకు 7 వేల ఎకరాలకు సాగునీరు అందించడం సంతోషంగా వుందన్నారు. రైతాంగం విషయంలో రాజీ పడకుండా సాగునీరు, వ్యవసాయానికి సంబంధించిన పూర్తి వసతులు కల్పించడం జరిగిందన్నారు.

**మంత్రికి ఘనస్వాగతం...**

మూడు గ్రామాలకు చెందిన రైతులు వేలాది సంఖ్యలో రామదాసుకండ్రికకు ఉదయం చేరుకున్నారు. రామదాసుకండ్రిక మాజీ సర్పంచ్ షాజహాన్ ఆధ్వర్యంలో ప్రత్యేకమైన గుర్రపు బండిలో మంత్రి కాకాణిని ఆశీనులు చేసి మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ అత్యంత ఘనంగా రైతులు మంత్రి కాకాణికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ వేమారెడ్డి శ్యామ్‌సుందర్‌రెడ్డి,సర్పంచ్ నాజున్ని, ఉప ఎంపిపి కోదండరామిరెడ్డి, జిల్లా వైసిపి అధికార ప్రతినిధి మండల వెంకట శేషయ్య, రఘునందన్‌రెడ్డి, ఇరిగేషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలలో ప్రధమ స్థానంలో నిల్చిన శ్రీ సాయి డిగ్రీ కళాశాల విద్యార్థులు



**కావలి, నవంబరు 24 ప్రభాతవార్త** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం నిర్వహించిన అంతర్‌కళాశాలల కబడ్డీ పోటీలలో కావలి పట్టణంలోని శ్రీ సాయి డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రధమ స్థానంలో నిలిచారు. గురువారం కళాశాలలో విద్యార్థులకు అభినందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్, మాజీ మున్సిపల్ చైర్మన్ నగళ్ళ శ్రీనివాస కిరణ్ విద్యార్థులను అభినందించి మాట్లాడారు. ఇటీవల జరిగిన విశ్వవిద్యాలయ పరీక్షలలోను, నేడు జరిగిన ఆటల పోటీలలో తమ కళాశాల విద్యార్థులు ప్రధమ స్థానంలో నిలవడం ఎంతో సంతోషంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## 28లోపు దరఖాస్తు చేసుకోవాలి

**నెల్లూరు నవంబర్ 24, ప్రభాతవార్త-వైద్యం** విజయవాడ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో ఎన్‌హెచ్‌ఎంలో ఖాళీగా ఉన్న స్టాఫ్ నర్సు ఉద్యోగాల భర్తీకి అర్హులైన అభ్యర్థులు ఈనెల 28లోగా ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య గురువారం ఒ ప్రకటనలో పేర్కొన్నారు.

కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగాలకు ఆసక్తి గల అభ్యర్థుల నుంచి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ పోస్టుల ధరఖాస్తుల డౌన్‌లోడ్ కోసం ఎస్పీఎస్ఆర్‌నెల్లూరు.ఏపి.జీవోవి.ఇన్/నోటీసు/రిక్రూట్‌మెంటు అనే వెబ్‌సైట్‌లో పరిశీలించుకోవాలని వెల్లడించారు.

# రాష్ట్ర హైకోర్టు ఆదేశాలను స్వాగతిస్తున్నాం

**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 24, ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లా కోర్టులో జరిగిన చోరీ కేసును సిబిఐకి అప్పగిస్తూ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం స్వాగతిస్తుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వెల్లడించారు. రాష్ట్ర హైకోర్టు తీసుకున్న ఈ నిర్ణయం నేపథ్యంలో గురువారం సాయంత్రం రాష్ట్ర మంత్రి నగరంలోని వారి క్యాంపు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నెల్లూరు జిల్లా కోర్టులో జరిగిన చోరీ కేసుపై అనేక రకాల ఆరోపణలు వచ్చాయని అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు తనపై వ్యక్తిగతంగా ఆరోపణలు చేశారని చెప్పారు. విచారణకు స్వీకరించిన రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం అందరి అభిప్రాయాలు అడిగిందని రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి విచారణకైనా సిద్ధంగా ఉందని చెప్పడం జరిగిందన్నారు



సిబిఐ విచారణకు హైకోర్టు ఆదేశించిన వెంటనే ఎటువంటి అభ్యంతరాలు లేవని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తెలిపిందన్నారు. వ్యక్తిగతంగా తనకు సంబంధించిన అడ్వకేట్ హైకోర్టుకు హాజరై సిబిఐ ద్వారా విచారణ చేపట్టేందుకు మాకు కూడా ఎటువంటి అభ్యంతరం లేదని కోర్టుకు తెలియజేశామన్నారు. రాష్ట్ర హైకోర్టు నెల్లూరు జిల్లా కోర్టులో జరిగిన చోరీ సంఘటనపై సిబిఐ విచారణకు ఆదేశించిందన్నారు. దేశంలోని అత్యుత్తమమైన సంస్థ సీబీఐ అని మంత్రి పేర్కొన్నారు. సమాజంలో ప్రజా జీవితంలో ఉండే వారిపై ఎవరైనా, ఏదైనా ఆరోపణలు చేసినప్పుడు వాస్తవాలు వెలుగు చూడాల్సిన అవసరం ఉందన్నారు. సిబిఐ విచారణ ద్వారా ప్రజలకు పారదర్శకంగా వాస్తవ విషయాలు తెలుస్తాయన్నారు. ఈ విషయం చాలా సున్నితమైన అంశం అన్నారు. రాష్ట్ర హైకోర్టు, విచారణ సంస్థల పరిధిలో ఉన్నందున స్పష్టత ఇవ్వడానికే తాను మీడియా ముందుకు వచ్చినట్లు మంత్రి వెల్లడించారు.

# జిల్లాను టిబి రహితంగా మార్చేందుకు ముందస్తు చర్యలు

**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 24, ప్రభాతవార్త:** భారత ప్రభుత్వం 2025 సంవత్సరం నాటికి టిబిని నిర్మూలించాలని లక్ష్యంగా నిర్దేశించగా అందుకనుగుణంగా జిల్లాను టిబి రహిత జిల్లాగా మార్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ముందస్తు ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు జిల్లా టిబి కంట్రోల్ అధికారిని ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లాలో టిబి నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై, ప్రధానమంత్రి టిబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమం అమలుపై జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా టిబి వ్యాధికి చికిత్స తీసుకుంటున్న చిన్నారికి జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు పోషకాహారాన్ని అందజేశారు. జిల్లాలో ఎక్కడైతే టిబి కేసులు అధికంగా నమోదవుతున్నాయో గుర్తించి ఆ ప్రాంతాల్లో టిబి నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై



అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు టిబి నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ప్రజల్లో టిబిపై అవగాహన కల్పించినప్పుడే ఈ వ్యాధి నివారణ సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు.

టిబి వ్యాధి వచ్చిన తరువాత చికిత్స కంటే టిబి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని, ఈ అవగాహన కార్యక్రమాల్లో స్వచ్ఛంధ సంస్థలను, లయన్స్‌క్లబ్, రోటరీ క్లబ్, రెడ్‌క్రాస్ సంస్థలను భాగస్వాములను చేయాలన్నారు. కోవిడ్ నియంత్రణకు జిల్లాలో ఏ విధమైన చర్యలు చేపట్టారో అదేవిధంగా జిల్లాలో టిబి నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు.

సమాజంలో టిబి బారిన పడిన వారిలో ఎక్కువ మంది పేద వర్గానికి చెందిన వారేనని, వ్యాధి నివారణ, చికిత్స కోసం ప్రభుత్వం ఉచిత సౌకర్యాన్ని అందిస్తుందని, అయినప్పటికీ ప్రధానమంత్రి టిబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టిబి వ్యాధికి చికిత్స తీసుకుంటున్న పేద వర్గాల ప్రజలను గుర్తించి వారికి అండగా ఉండేలా లయన్స్‌క్లబ్, రోటరీక్లబ్, రెడ్‌క్రాస్ తదితర స్వచ్ఛంధ సంస్థలు, ప్రజలు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పెంచలయ్య, జిల్లా టిబి కంట్రోల్ అధికారి డాక్టర్ జి.వెంకటప్రసాద్, జిల్లా పరిషత్ సీఈవో చిరంజీవి, డిపివో ధనలక్ష్మి, సమగ్ర శిక్ష ఎపిసి ఉషారాణి, విద్యాశాఖ జెడి సుబ్బారావు, లయన్స్‌క్లబ్, రోటరీక్లబ్, వివిధ స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చారిత్రక స్పృహను అలవరుచుకోవాలి

**నెల్లూరు టౌన్, నవంబరు 24, ప్రభాతవార్త:** విద్యార్థులు చారిత్రక స్పృహను అలవరుచుకోవాలి జిల్లా పర్యాటక సాంస్కృతిక అధికారిణి ఎస్.కనకదుర్గ భవాని ప్రపంచ వారసత్వ వారోత్సవాలు పురస్కరించుకుని ఈ నెల 19వ తేది నుంచి 25వ తేదీ వరకు జిల్లా పురావస్తు ప్రదర్శన శాల విద్యార్థులకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. గురువారం రాష్ట్ర పురావస్తు మరియు ప్రదర్శనశాలల శాఖల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జిల్లా టూరిజం శాఖ మరియు జిల్లా మైనార్టీ శాఖ సంయుక్త సూచనల మేరకు గురువారం నెల్లూరు ఆటోనగర్‌లోని ఆంధ్రప్రదేశ్ మైనార్టీ బాలుర గురుకుల పాఠశాలలోని విద్యార్థులు మ్యూజియంను సందర్శించి విద్యార్థులకు ప్రదర్శనశాలలోని వివిధ పురాతన పరికరాలపై




అవగాహన కల్పించినట్లు ఆమె పేర్కొన్నారు. అలాగే



టెక్నికల్ విభాగం రాష్ట్ర పురావస్తు, ప్రదర్శనశాలల శాఖ జిల్లా సహాయ సంచాలకులు జి.గంగాధర్ మాట్లాడుతూ ప్రదర్శనశాలలో ప్రదర్శనకు ఉంచిన వివిధ రకాలైన ఆంటీక్విటీస్, రాతి విగ్రహాలను గూర్చి విద్యార్థులకు విపులంగా వివరించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా చారిత్రక స్పృహను అలవర్చుకోవాలని, ఏదైనా ఎక్కడైనా సాంస్కృతిక విధ్వంసం జరుగుతున్నట్లయితే దానిని అడ్డుకోవాలని, ఇది ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఇలాంటి పురాతన వస్తువులను భద్రపరిచి భావితరాలకు అందిచడమే లక్ష్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న వారసత్వ కట్టడాల గురించి విద్యార్థులకు విలువైన సమాచారాన్ని అందజేయడం జరిగిందన్నారు. గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, మ్యూజియంసిబ్బంది పాల్గొన్నారు.

## స్థల దాతలకు ప్రత్యామ్నాయ భూమి కేటాయింపు

**వింజమూరు, నవంబర్24ప్రభాతవార్త:** వింజమూరులోని సిహెచ్‌సి వైద్యశాల ఏర్పాటుకు స్థలాన్ని విరాళంగా ఇచ్చిన నేరేడుపల్లి అల్లాబక్షు కుటుంబ సభ్యులకు ప్రత్యామ్నాయంగా రావిపాడు గ్రామంలో భూములను కేటాయించారు. గురువారం కావలి ఆర్‌డిఒ శీనానాయక్ , స్థానిక తహసిల్దార్ చొప్పా రవీంద్రబాబు రావిపాడు గ్రామానికి వెళ్ళి భూమిని కోల్పోయిన



అల్లాబక్షు కుటుంబ సభ్యులకు పంచాయతీలో కేటాయించిన భూములను పరిశీలించి భూములకు సంబంధించిన నివేదికలను త్వరితగతిన సిద్ధం చేసి జిల్లా పాలనాధికారికి నివేదించాలన్నారు. సుమారు 6సంవత్సరాల క్రితం వింజమూరులో సర్వేనెంబర్ 569/2లో అల్లాబక్షు కుటుంబ సభ్యులకు సంబంధించిన 14.82 ఎకరాల భూమిని ప్రభుత్వం అప్పట్లో స్వాధీనం చేసుకుంది. అందులో కొంత భూమిని వైద్యశాల నిర్మాణానికి, రహదారికి కేటాయించారు. మిగిలిన భూమిలో ప్రభుత్వ వాటర్‌గిడ్ పథకానికి కొంత స్థలాన్ని కేటాయించారు. దాంతో ఎన్నో ఏళ్ళుగా ప్రత్యామ్నాయంగా భూమిని చూపాలని అల్లాబక్షు కుటుంబ సభ్యులు అధికారుల చుట్టూ తిరుగుతున్నా కనికరించలేదు. ఇటీవల సిహెచ్‌సి రోడ్డు ఏర్పాటుకు వచ్చిన ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు దృష్టికి పిఎసిఎస్ చైర్మెన్ జూపల్లి రాజారావ్ ఈ విషయాన్ని తీసుకెళ్ళగా వారు వెంటనే స్పందించి అల్లాబక్షు కుటుంబానికి పొలాన్ని ఆర్‌డిఒను ఆదేశించారు. దాంతో గురువారం ఆర్‌డిఒ శీనానాయక్ గ్రామానికి వచ్చి అల్లాబక్షు కుటుంబ సభ్యులైన 5మందికి 29,30 సర్వే నెంబర్లలో ఒక్కొక్కరికి 2.30ఎకరాల భూమిని కేటాయించారు. త్వరలో నే వీరికి భూమికి సంబంధించిన హక్కు పత్రాలను త్వరలోనేఅందజేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ శిరాజ్, సర్వేయర్ ఖాదర్‌హుసేన్, విఆర్ఒ వెంగయ్య ,పంచాయతీ కార్యదర్శి మహేంద్ర, భూదాతలు పాల్గొన్నారు.

## మెప్మాలో వివిధ పథకాలపై సమీక్షించిన ట్రైనీ కలెక్టర్ విద్యాధరి

**నెల్లూరు టౌన్, నవంబరు 24, ప్రభాతవార్త:** నెల్లూరు నగరంలోని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో అమలవుతున్న వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై శిక్షణలో ఉన్న కలెక్టర్ జి.విద్యాధరి, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ డి.రవీంద్రతో కలిసి సుదీర్ఘంగా సమీక్షించారు. గురువారం ఆమె మెప్మా జిల్లా కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్, సిబ్బంది ఆమెకు పుష్పగుచ్ఛం అందించి ఘనస్వాగతం



పలికారు. ఈ సమీక్షలో వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలులో తీరుతెన్నులను అడిగి తెలుసుకున్నారు. స్వయం సహాయక సంఘాల ఏర్పాటు, బ్యాంక్ లింకేజీ, జీవనోపాధులు, సిటీ లైవ్‌లీ హుడ్ సెంటర్, సుష్, వీధి విక్రయదారులు, జగనన్న తోడు, ఆసరా, ప్రధానమంత్రి స్వనిధి, చేయూత, చైల్డ్ అండ్ న్యూట్రిషన్, స్వయం సహాయక సంఘాలు తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తీరుపై ప్రాజెక్ట్ డైరెక్టర్ ట్రైనింగ్ కలెక్టర్‌కు వివరించారు. ఈ సమీక్షపై ఆమె సంతృప్తి చెందారు. సమయానుకూలంగా ఆమె అడిగిన ప్రతి అంశంపై అవసరమైన సమాచారం ఇచ్చి ట్రైనీ కలెక్టర్‌కు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలనాధికారివరప్రసాద్, సంస్థాగత సాంకేతిక నిపుణులు వంకదారి అంకయ్య, బి.ఎల్.సురేంద్ర, ఎల్.హెచ్.సుధాకర్, డిఎంసి హర్షిత, సౌజన్య, సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొని వారి వారి పరిధిలోని సమాచారాన్ని అందించారు. అదేవిధంగా నెల్లూరు కార్పొరేషన్‌లో పని చేయుచున్న సీఎంఎంలు కాంతయ్య, జరినాలను నెల్లూరులో పొదుపు సంఘాల పనితీరు అడిగి తెలుసుకున్నారు. తిరుగు ప్రయాణంలో కార్యాలయాల సముదాయ ప్రవేశ ముఖద్వారం వద్ద వరండా కూలే స్థితిని చూసి ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు.

# టిడ్కో గృహాల కేటాయింపు వేగవంతం చేయండి

**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 24, ప్రభాతవార్త:** నవరత్నాలు పథకంలో రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ గృహాలు అందించే కార్యక్రమంలో భాగంగా నిర్మించిన టిడ్కో గృహాలను లబ్దిదారులకు త్వరితగతిన కేటాయించాలని అధికారులను కమిషనర్ డి.హరిత ఆదేశించారు. టిడ్కో గృహాల కేటాయింపు ప్రగతిపై అధికారులతో సమీక్షా సమావేశాన్ని కమిషనర్ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అర్హులైన లబ్దిదారులతో బ్యాంకు ఖాతాలు తెరిపించి గృహ రుణాలన వేగవంతంగా



మంజూరు చేయించాలని ఆదేశించారు. ఇతర ప్రాంతాల్లో తాత్కాలికంగా స్థిరపడిన గృహాల లబ్దిదారులకు సమాచారం అందించి రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించాలని సూచించారు. టిడ్కో గృహ సముదాయాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి త్వరితగతిన లబ్దిదారులకు అందుబాటులోకి తేవాలని అధికారులను కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ సెక్రటరీ హేమావతి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ



**అల్లూరు, నవంబరు 24 ప్రభాతవార్త** అల్లూ రు పాత బస్టాండ్ నందు భవిత దివ్యాంగుల పాఠశాలలో గురు వారం పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యా ర్థులకు విద్యాసామాగ్రి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖాధికారి ఎస్.నాగేశ్వరరావు మాట్లాడుతూ పి.రవికుమార్‌రెడ్డి జన్మదినం సందర్భంగా విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేయడం సంతోషంగా వుం దన్నారు. విద్యార్థులకు షటి ల్‌బ్యాట్స్, పెన్సిళ్లు, పలకలు, జామెంట్రీ బాక్సులు, చాపలు, భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్‌రాజు, ఉపాధ్యక్షులు రవి, గోగులపల్లి ఉపాధ్యాయులు సుధాకర్, జె.సునీత. సభ్యులు తంబి దయాకర్, డి.మహేశ్వరరెడ్డి, మస్తాన్‌రెడ్డి,శైలజ, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడిపై దాడికి నిరసన




**వింజమూరు,నవంబర్24ప్రభాతవార్త:** ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రపోగు సురేష్‌మాదిగపై జరిగిన దాడికి నిరసనగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ ఆదేశాల మేరకు గురువారం వింజ మూరు బంగ్లాసెంటర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు . ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి , ఎంఎస్ఎస్ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎంఎస్‌పి నాయకులు పందిటి అంబేద్కర్‌మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడి సురేష్‌మాదిగపై గుంటూరు జిల్లా నగరపాళెం సిఐ దాడిని నిరసిస్తూ నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఇటీవల గుంటూరు జిల్లాలో దళితమహిళపై జరిగిన సం ఘటనకు సంబంధించిన కేసు విషయంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపి కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్ళిన సందర్భంగా నగరపాళెం సిఐ హైమారావ్ రాష్ట్ర అధ్యక్షుడిని దుర్భాషలాడి చొక్కాపట్టుకొని లాగి దాడిచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. మహిళా నాయకుల పట్ల కూడా సిఐ అసభ్యకరంగా ప్రవరి_ంచడం దారుణమన్నారు. ప్రజల పక్షాన ఉండాల్సిన పోలీసులు ఇలా వ్యవహరించడం దారు ణమన్నారు. ఇలా వ్యవహరించిన సిఐ వెంటనే సస్పెండ్ చేయాలని , దళిత మహిళపై అత్యాచారానికి పాల్ప డిన కోయిలమూడి సాంబయ్యచౌదరిని వెంటనే అరెస్ట్ చేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కఠినంగా శిక్షించి బాధిత మహిళకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఎం.తిరుమలేశు, ఎంఎస్‌పి నాయకులు జి.ఆనంద్ , జి.నాగరాజు, జి.రవీంద్ర, జి.పెంచలరావ్, జి.మదన్ , జి.పెంచలయ్య, జి.మాలకొండయ్య , జి.ప్రకాష్, జి.మధు, బి.వెంకటకృష్ణ, ఎంఎస్ఎఫ్ నాయకులు జి.సాయి, మాలకొండయ్య, సి.హెచ్.ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ సాధారణ సమావేశం



**వింజమూరు,నవంబర్24ప్రభాతవార్త:**వింజమూరు పంచా యతీ సాధారణ సమావేశం గురువారం స్థానిక పంచాయతీ కా ర్యాలయంలో సర్పంచ్ ఎన్.సృజన అధ్యక్షతన నిర్వహిం చారు. ఈ సమావేశంలో పలు తీర్మానాలు ప్రవేశపెట్టారు. స భ్యులు ఆమోదించారు. గ్రామ పంచా యతీ అభివృద్ధి కార్యక్ర మాలపై చర్చించి పారిశుధ్య కార్మికులకు నెలవారీ కూలి నిమి త్తం జూన్ నుండి అక్టోబర్ నెలవరకు 8,31,500రూపా యలు, మురుగుకాలువలను శుభ్రంచేసే కార్మికులకు జూన్ నుండి అక్టోబర్ వరకు వేతనం 7,52 ,125రూపాయలు, పంచాయతీ వాటర్‌స్కీమ్ నిర్వహణా కూలీలకు జూన్ నుండి అక్టోబర్ వరకు వేత నం 4,17,500రూపాయలు , పలువురు ఉద్యోగులకు వేతన హెచ్చింపు పై తీర్మానాలను చేసి ఆమో దించారు. అనంతరం ప్రస్తుత వర్షాకాలం దృష్ట్యా చేపట్టాల్సి న చర్యల గురించి చర్చించారు. పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని వార్డు సభ్యులు తెలిపారు. వెంటనే చేపడతామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మిడదాల జయలక్ష్మి, కార్యదర్శి ఉగ్గు శీనయ్య, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## పారిశుద్యం పనులపై ప్రత్యేక దృష్టి



**బుచ్చి నవంబర్ 25 ప్రభాతవార్త** మండ లంలోని అన్ని పంచాయితీలలో పారిశుద్ద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లుఇఒపిఆర్‌డి పెంచల శ్యా మ్ తెలిపారు.మండలంలోని పంచేడు గ్రామం లో పారిశుద్యం పనులు పరిశీలించిన సంద ర్భంగా ఆయన మాట్లాడుతు మండలంలోని అన్నిగ్రామాలలో బ్లీచింగ్ చల్లిస్తున్నా మని,ఫా గింగ్ చేయిస్తున్నామని ఆయన తెలిపారు .ప్రజలు కూడా పరిసరాల పరిశుభ్రతతోపాటువ్యక్తిగత పరిశుభ్రతను కూడా పాటించాలని సూచించారు.

## గుడిపాటి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం



**వింజమూరు,నవంబర్24ప్రభాతవార్త:**వింజమూరు పంచాయతీ పరిధిలోని పోస్టాఫీసు వీధి , ప్రసన్నా రెడ్డినగర్‌లో వేంచేసియున్న అయ్యప్పస్వామి ఆల యంలో గురువారం 29వ రోజు అన్నదాన కార్యక్ర మాన్ని నిర్వహించారు. కార్తీకమాసాన్ని పురస్క రించుకొని అయ్యప్ప భక్తులకొరకు ఉభయదాతలు గుడిపాటి రమణారెడ్డి - విజయమ్మ దంపతులు , వారి కుటుంబ సభ్యులు యశ్వం త్‌రెడ్డి, కొండ మ్మ,స్పందన, వారి మిత్ర బృందంబువ్వన వెంకటే శ్వర్లు రెడ్డి-శారద, గురవమ్మ, విక్రమ్‌రెడ్డి, ధరణి, రాఘవరెడ్డి, శ్రాని కారెడ్డిలు పాల్గొన్నారు. ఆలయంలోని శివలింగానికి అభిషేకాలు, అర్చనలు గావించారు. అనంతరం వినాయ కుని అష్టోత్రం, సుబ్రహ్మణ్యస్వామి పూజ నిర్వహించారు. అనంతరం అయ్యప్పస్వామికి కర్పూరనీరాజనం అందించారు. గురుస్వాములు ప్రసాద్, వసంతరావ్, దేవర, డివి, మస్తాన్‌రెడ్డి, మనం హరీష్, వెలుగోటి కృష్ణ పాల్గొన్నారు.

## రక్తహీనతపైన అవగాహన



**ఇందుకూరుపేట నవంబర్ 25 ప్రభా తవార్త** ఇందుకూరుపేట మండలం పల్లి పాడు హరిజనవాడ పాఠశాలలో రక్తహినత పైన అవగాహన కార్యక్రమం పాఠశాల ఉపా ధ్యాయులు,ఆరోగ్య కార్యకర్తల ఆద్వర్యంలో నిర్వహించారు. ఆరోగ్య కార్యకర్త పాటూరు కమలా రక్తహీనతా నివారణ చర్యలు ,చే తులు పరిశుభ్రత,ఆరోగ్య నియమాలు,పౌష్టి కాహారం ఆవశ్యకతను గురించి విద్యార్దులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఐరన్ పోలిక్ యాసిడ్ ట్యాబెలెట్లు ప్రతి గురువారం అందిస్తు న్నామని అన్నారు. ప్రతి విద్యార్ది వ్యక్తిగత ఆరోగ్యంపై శ్రద్ద చూపించాలని అన్నారు.వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ఎక్కువగా ఉంటాయని అలాగే తల్లిదండ్రులు, పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిల్లలకు తల్లిదండ్రులు చిన్నతనం నుండే పరిశుభ్రత గురించి తెలియజేయాలని తెలిపారు.ఈకార్యక్రమంలో ఏఎన్ఎం కమలా, ఆశా వర్కర్ రమా,ఉపాధ్యాయులు మంజులా, రేవతి, విద్యార్దులు,తల్లిదండ్రులు పాల్గోన్నారు.

## ప్రజల ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు



**గుడ్లూరు, నవంబరు 24, ప్రభాతవార్త** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సంక్షేమ ఫలాలను నేరుగా ప్రజల ఇంటి ముం గిటకే ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పాలనలో అం దుతున్నాయని ఎమ్మెల్యే మా నుగుంట మహీధర్‌రెడ్డి అన్నా రు. గడపగడపకు మన ప్రభు త్వం కార్యక్రమం 48వ రోజు గుడ్లూరు మండలం చినలా టరిపి గ్రామ సచివాలయం పరిధిలోని జానకం పేట గ్రామంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మానుగుంట మహీదర్‌రెడ్డి పాల్గొని ప్రతి గడపకు వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ మూడున్నర సంవత్స ర కాలంలో వారు పొందిన లబ్ధికి సంబంధించి కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా, జగనన్న దీవెన, జగనన్నకాలనీ తదితర పథకాలను ప్రవేశపెట్టి ప్రజల మోములో ఆనందం చూస్తున్నారని అన్నారు. స్థానిక మహిళలు సమస్యలనుతెలుపగా.. ఆ సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల ఎంపీపీ పులి రమేష్, జడ్పీటీసీ కొరిశపాటి బాపిరెడ్డి, వైసీపీ గుడ్లూరు మండల కన్వీనర్ కాపులూరి కృష్ణ, గుడ్లూరు మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా సమైక్య సమావేశం




**గుడ్లూరు, నవంబరు 24, ప్రభాతవార్త** మండల కేంద్రమైన గుడ్లూరు వెలుగు కార్యాలయంలో జరిగిన మహిళా సమైక్ య కార్యనిర్వహణ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే మానుగుంట మహీదర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కళను కళాకారులను అభినందించడం హర్షనీయం

**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 24, ప్రభాతవార్త:** కళను కళాకారులను అభినందించడం హర్షనీయమని సమాచార పౌర సంబంధాల శాఖ నెల్లూరు జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఎం.వెంకటేశ్వరప్రసాద్ పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ప్రాంగణంలోని డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయంలో గురువారం జర్నలి స్టులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ సాంస్కృతిక ఉత్స వాలలో భాగంగా విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మల్లెతీగ సాహిత్య సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన జాతీయ సాంస్కృతిక ఉత్స వాల కార్యక్రమాలకు సంబంధించిన వార్తలను నెల్లూరు జిల్లా కేంద్రంగా ఆ వార్తలను ప్రజల దృష్టికి తీసుకెళ్లిన విలేకరులను సన్మానించడం అభి నందనీయమన్నారు. కార్యక్రమ నిర్వాహక బృందం సభ్యులు వల్లూరు ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషకర విషయం అన్నారు. విలేకరుల ప్రతిభకు తగ్గ గుర్తింపును ఇవ్వాలనే సంకల్పంతో జాతీయ సాంస్కృతిక ఉత్స వాలలో భాగంగా ఈ ప్రశంసా పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం చెప్పుకోతగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు వల్లూరు ప్రసాద్, ఉడతా రామకృష్ణ, ఉడతా శరత్‌యాదవ్, ఎస్.శ్రీనివాసులు, మల్లు రాజేంద్రప్రసాద్, డి.కృష్ణమూర్తి, వెండిపల్లి హజరత్తయ్య, షేక్ హుమయూన్, కె.డి.వి.మల్లికార్జునరావు, షేక్ మన్నూరు గౌస్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ



**బుచ్చి నవంబర్ 24 ప్రభాతవార్త** మండలంలోని సచివాయంలో ఉన్న డిజిటల్ అసిస్టెంట్లకు ఎంపిడిఒ నర సింహరావు పలు సేవలపైన అవగా హన కల్పించారు.ఏపి సేవా సర్వీ స్‌లు,ఆదార్ సర్వీస్‌లు,ల్యామినేషన్ సర్వీస్‌లు,ప్రభుత్వం నిర్దేంచిన తక్కు వ ఖర్చుతో ప్రజలందరికి తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉంటాయని తెలిపారు.1-బి,అడంగల్,క్యాస్ట్,ఇన్‌కమ్ సచివాలయంలో అందు బాటులో ఉన్నాయని చెప్పారు. డిజిటల్ అసిస్టెంట్లు ప్రజలకు వాలింటర్ల ద్వారా ఈ సేవల గురించి తెలియజేసి ప్రజలు మండలకేంద్రానికి రాకుండా సచివాలయాలంలోనే ఈ సేవలు అందించాలని కోరారు.

## వెన్నల కంటి సేవలు మరువరానివి



**ఇందుకూరుపేట నవంబర్ 25 ప్రభాతవార్త** ఇందుకూ రుపేట మండలం నర్సాపురం గిరిజన కాలనీలో పద్మభూషణ డాక్టర్ వెన్నల కంటి రాఘవ య్యసేవలు మరువరాని వని రాష్ట్ర గిరిజన సేవా సంఘం అ ధ్య క్షులు పోట్లూరి శ్రీనివాసు లు అన్నారు. బిజెపి గిరిజన మోర్చ నెల్లూరు జిల్లా వారి ఆద్వర్యంలో పద మ్రభూషణ్ శ్రీ వెన్నెల కంటి రాఘవయ్య 41వ వర్థంతి సందర్భంగా ఆయన మాట్లాడుతు గిరిజన అభ్యున్నతికై వెన్నెల కంటి రాఘవయ్య చేసిన సేవలు గుర్తు చేశారు.గిరిజన మోర్చ జిల్లా అద్యక్షులు పోట్లూరి శ్రీనివాసులు,జిల్లా కార్యదర్శి ఏందోటి సురేంద్ర,కోనేటి ప్రమీలా, బిజెపి మండలాద య్షులు హరి ప్రసా ద్,ప్రధాన కార్యదర్శి హరికృష్ణా,ఓబిసి మోర్చ రాష్ట్ర కార్యదర్శి వినాయకరావు,పరందామయ్య,గిరిజనులు, అధిక సంఖ్యలో పాల్గోన్నారు.

## మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో రోగాల పాలవుతున్న జనం



**కావలి, నవంబరు 24 ప్రభాతవార్త** కావలి మున్సి పల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు రోగాల బారినపడు తున్నారని సిపియం నేతలు దుయ్యబట్టారు. కావలి పట్టణం 18వ వార్డులోని తుఫాన్‌నగర్, ఆటో సెం టర్, పొట్టి శ్రీరాములు పాఠశాల సెంటర్, మసీదు ప్రాంతాలలో గురువారం సిపియం నాయకులు పర్య టించారు. రోడ్లపై నిలిచిపోయిన నీరు, డ్రైనేజి సమ స్య తదితర వాటిపై ప్రజలు పడుతున్న ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపియం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, పట్టణ కమిటీ సభ్యులు జి.మధుసూదన్‌రావు, నాయకులు బి.కృష్టయ్య, సిఐటియు పట్టణ కార్యదర్శి యర్రంశెట్టి కృష్ణమోహన్ తదితరులు పాల్గొని మాట్లాడారు. 18వ వార్డులో సక్రమంగా రోడ్లు, కాలువలు లేకపోవడంతో వర్షాలు కురిసినప్పుడు రోడ్ల చుట్టుపక్కల నీరు నిలిచిపోయి ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారాయన్నారు. అంతేకాకుండా దోమల ఉధృతి పెరిగిందన్నారు. ఫలితంగా ప్రజా ఆరోగ్యం దెబ్బతినిందన్నారు. కాలువలలో పిచికారి, దోమల నిర్మూలనకు ఫాగింగ్, నీళ్ల నిలిచిన ప్రాంతాలలో ఆయిల్‌బాల్స్ తదితర చర్యలు చేపట్టడంలో మున్సి పల్ అధికారులు ఘోరంగా వైఫల్యం చెందారన్నారు. మున్సి పల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు రోగాల బారినపడుతున్నారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేపట్టాల్సి వస్తుందని హెచ్చరికలు చేశారు.

## పాతపాడులో జిజిఎంపి సమావేశం



**చేజర్ల, నవంబర్24ప్రభాతవార్త:** సమస్యలను గుర్తించి పరిష్కరిం చేందుకోసం రాష్ట్ర ప్రభుత్వం గడపగపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని చేజర్ల ఎంపిడిఒ ఎన్.విజయలలిత పేర్కొన్నారు. గురువారం పాఠశాలలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో సమస్యలపై వినతిపత్రాలను స్వీకరించారు. వాలంటీర్లు , సచివాలయ సిబ్బంది , మండలంలోని అన్ని శాఖల అధికారులతో సమీక్షించారు. శాఖల వారీగా సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను అందజేశారు. త్వరితగతిన సమస్యలన్నింటిని పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. శాసనసభ్యులు గ్రామాలకు వచ్చి గడపగడపకు తిరిగి ప్రభుత్వ పనితీరుపై అభిప్రాయాలను సేకరిస్తారని ఈలోగా సమస్యలన్నింటికి పరిష్కారం చూపాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో మండలంలోని అధికారులు , సచివాలయ సిబ్బంది , వాలంటీర్లు , గ్రామస్తులు , నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో ఉచిత కంటి పరిక్షలు



**బుచ్చి, నవంబర్ 24 ప్రభాతవార్త :** శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, నెల్లూ రు లోని స్మార్ట్ విజన్ ఐ హాస్పెటల్ వారి సహకారంతో ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉచిత కంటి పరిక్షలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. కుమార్ బాబు తెలిపారు. కొడవలూరు మండలం, నార్త్‌రాజుపాలెంలోని శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల నందు గురువారం స్మార్ట్ విజన్ ఐ హాస్పెటల్ వైద్యబృందం సుమారు 350 మంది విద్యార్థులకు మరియు సిబ్బందికి కంటిపరిక్షలు నిర్వహించి వారికి తగు సూచనలు, తీసుకోవలసిన జాగ్రత్తలు తెలిపారు. వైద్య బృందానికి కళాశాల చైర్మన్ పెనుబల్లి బాబు నాయుడు మరియు కళాశాల డైరెక్టర్లు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్, కోఆర్డినేటర్ డాక్టర్ టి.సుబ్రహ్మణ్యం, సిడిఇ సబ్ ఆఫీసర్ నర్మద, వైద్యబృందం డి. సందీప్, సిహెచ్. వెంకటేష్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గోన్నారు.

## పీడీఎఫ్ ఎమ్మెల్సీ అధ్యర్థి ప్రచారం

**కోవూరు, నవంబరు24 ప్రభాతవార్త :** కోవూరు తాలూకా కార్యాలయ ప్రాంగణంలోని అన్ని ప్రభుత్వ కార్యా లయాల్లో గురువారం పీడీఎఫ్ ఎమ్మెల్సీ అధ్యర్థిగా పోటీ చేస్తున్న ఎం. వెంకటేశ్వర్లురెడ్డి ఉపాధ్యాయులు, యూనియన్ నాయకులతో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం ధ్యేయంగా ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని, గ్రాడ్యుయేట్ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరూ తన అమూల్యమైన ఓటును పీడీఎఫ్ అభ్యర్థి అయిన తనకు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శేషయ్య, ఖాదర్‌బాషా, ఉపాధ్యాయులు, యూనియన్ నాయకులు ఉన్నారు.

## అయ్యప్ప ఆలయంలో స్వాములకు 30 వ రోజు అన్నదానం

**రాపూరు, నవంబరు 24 ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులోని శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు, శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో కర్తీకమాసం సందర్భంగా అయ్యప్ప స్వాములకు, గోవింద స్వాములకు 30 వ రోజైన గురువారం అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం శ్రీ అయ్యప్ప స్వామి వారి మూలవిరాట్‌కు ప్రత్యేకంగా పలు రకాలైన సుగంధ ద్రవ్యాలు,గంగాజలం, పంచామృతాలతో అభిషేకం నిర్వహించి, ప్రత్యేక అలంకారం నిర్వహించారు. అనంతరం మద్యాహ్నంరాపూరుకు చెందిన ముచ్చేలి ధనలక్ష్మి జ్ఞాపకార్థం గురుస్వామి ముచ్చేలి మునుస్వామి, ఆయన కుమారుడు ముచ్చేలి మణికుమార్,నాగమణిలు స్వాములకు అన్నదానం నిర్వహించారు.సాయంత్రం శ్రీ మహావిష్ణువు ఆలయ ధ్వజస్థంబానికి అకాశ దీపం వెలిగించారు. అనంతరంస్వామి వార్ల ఆలయంలోఅయ్యప్ప స్వాములు, గోవింద స్వాములు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం స్వాములకు చక్రపాణి,ఉమా,దంపతులు, ఆయన కుమారుడు గోపాల క్రిష్ణన్, స్వాతిలు స్వాములకు భిక్ష కార్యక్రమం నిర్వహించారు.పెద్ద ఎత్తున స్వాములు ఈ కార్యమ్రంలో పాల్గొని పూజలు నిర్వహించి భిక్ష స్వీకరించారు.

## దళిత సమరభేరిలో రాపూరు టీడిపి నేతలు



**రాపూరు, నవంబరు 24 ప్రభాతవార్త** తిరుపతి పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లి నియోజకవర్గాల దళిత సమరభేరి సభలో గురువారం రాపూరుమండల టిడిపి నేతలు పాల్గోన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పచ్చిగళ్ళ రత్నం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దళిత నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గోన్నారు. రాపూరు మండల ఎస్సీ సెల్ ఆధ్యక్షుడు ఎలకచర్ల వేమయ్య, ఉపాధక్షులు చింతగుంట రాజా, ప్రధాన కార్యదర్శి బత్తల సాయికుమార్,నవాబుపేట నాయకులు తలారి నరసయ్య, పెద్ద ఎత్తున మండలంలోని దళిత నాయకులు పాల్గోన్నారు.

## వేమిరెడ్డి జిల్లా అధ్యక్షులు కావడం అభినందనీయం



**సీతారామపురం నవంబర్ 24 ప్రభాతవార్త** వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులుగా మరోసారి ఎంపికైన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి రిజనల్ కో ఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసరెడ్డిల నియామకంపై రాష్ట్ర బిసి కార్పోరేషన్ డైరక్టర్ వైఎస్ ఆర్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర పంచాయితీరాజ వింగ్ కార్యదర్శి పిసి అల్లూరురాజు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు గురువారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జిల్లాలోని వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీలోని అందర్ని ఏకం చేయగల నేత వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అని 2024 ఎన్నికలలో వైసిపి గెలుపుకోసం వే మిరెడ్డి సూచనల మేరకు పనిచేస్తామన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితోనే వైసిపి పార్టీ మరింత పటిష్టమౌతుందని అన్నారు. రాజకీయంగా ఆర్దికంగా అందరితో ఆయనకు సత్స సంబందాలు ఉన్నాయని అటువంటి వ ్యక్తిని మరోసారి జిల్లా అద్యక్షులుగా ఎంపిక చేయడం పట్ల పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.

## విద్యార్థులకు వసతులు కల్పించడంలో వైఫల్యం చెందిన ప్రభుత్వం





**కావలి, నవంబరు 24 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభు త్వం విద్యకు పెద్దపీట వేస్తున్నామని నాడు-నేడు పథకం ద్వారా కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు బాకా ఊదుకోవడం తప్ప విద్యార్థులకు వసతులు కల్పిం చడంలో ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయ కులు దుయ్యబట్టారు. కా వలి పట్టణంలోని 8వ వార్డు మున్సి పల్ హైస్కూలును గురువారం డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ విద్యార్థులు సందర్శించారు. విద్యా ర్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బ్యానర్లు ప్రదర్శిస్తూ నిరసనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పెంచల నరసింహం, ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు అజ య్‌కుమార్‌లు మాట్లాడారు. ఈ మున్సి పల్ పాఠశాలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు 650 మంది విద్యార్థులు చదువుకుంటున్నారన్నారు. ఈ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత వుంద న్నారు. తెలుగు ఉపాధ్యాయుడు లేకపోవడంతో గతేడాది తెలుగు సబ్జెక్టులో కొంతమంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారన్నారు. ఈ ఏడాది పాఠశాల ప్రారంభించి ఐదు నెలలు గడుస్తున్నా తెలుగు టీచర్ నియామకం జరగలేదన్నారు.దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యార్థుల భవిష్యత్‌తో ప్రభుత్వం చెలగాటమాడటం దారుణమన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి ఈ పాఠశాలలో అన్ని వసతులతో పాటు పూర్తి స్థాయిలో టీచర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాకాని పక్షంలో విద్యార్థులతో ఆందోళన చేపట్టాల్సి వస్తుందని హెచ్చరికలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు పసుపులేటి శ్రీనివాసులు, పాశం కోటేశ్వరరావు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాడు-నేడు పనులు పరిశీలన

**చేజర్ల,నవంబర్24ప్రభాతవార్త:**మండలంలోని తూర్పుకంభంపాడు మండల పరిషత్ ఉన్నతపాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను గురువారం వెలుగు ఎపిఎం సుజన పరిశీలించారు. పాఠశాలకు మం జూరైన నిధులు , ఖర్చుపెట్టిన నిధులు , పనిపురోగతి తదితర విషయాలతో సిబ్బంది, పేరంట్స్ కమిటీతో చర్చించారు. త్వరితగతిన పనులు పూర్తిచేయాలని , నాణ్యతలో రాజీ పడవద్దని తెలిపారు. మండల విద్యా శాఖ అధికారులకు సహాయకులుగా బోధనేతర పనులను పరిశీలిస్తున్నట్లు ఆమె తెలిపారు. పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్నా భోజనాన్ని రుచి చూశారు. మెనూ ప్రకారం మధ్యాహన భోజనం వడ్డించాలని తెలిపారు. కుక్ కం హెల్పర్ లకు తగు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడిగుంట వెంకటరమేష్‌బాబు, సిబ్బంది , సిఆర్‌పి ఖాదర్‌బాషా పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలు



**ఉలవపాడు, నవంబరు 24, ప్రభాతవార్త** ఉలవపాడు దక్షిణ బైపాస్ రోడ్డుపై ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొనడంతో ఇరువురు వ్య క్తులకు తీవ్ర గాయాలయ్యాయి. ఉలవపాడు పోలీసులు అందించిన సమాచారం మేరకు.. చాకిచెర్ల గ్రామానికి చెందిన శేషయ్య, దేవరకొండ వెంకటేశ్వర్లు తమ ద్విచక్ర వాహనంపై కావలి వైపు నుండి ఉలవపాడు వచ్చే క్రమంలో రోడ్డు మలుపు దాటుతుండగా గుంటూరు నుండి శ్రీకాళహస్తి వెళ్తున్న ఏపీ 16బీసీ 8640 నెంబరు కారు వేగంగా ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపైన ఉన్న ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని హైవే పెట్రోలింగ్ పోలీసులు తమవాహనంలో ఉలవపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయ పడినవారి పరిస్థితి విషమంగా ఉండటంతో 108వాహనంలో మెరుగైన చికిత్స కొరకు ఒంగోలు తరలించారు.

## నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ



**బిట్రగుంట, నవంబరు 24 ప్రభాతవార్త** బోగోలు మండలం అల్లిమడుగు గ్రామంలో గురువారం కాంద్ర సతీష్‌నాయుడు యువనేస్తం ద్వారా నిరుపేదలకు అంబేద్కర్ ఇండియా మిషన్ కావలి డివిజన్ కన్వీనర్ కె.సింహాద్రిరావు ఆధ్వర్యంలో దుప్పట్లను పంపిణీ చేశారు. వర్షాకాల సమయంలో చలి గాలులు అధికంగా వీస్తుండటాన్ని గుర్తించి ఆయన దృష్టికి తీసుకుపోవడంతో వీటిని వితరణగా అందజేశారని ఈ సందర్భంగా సింహాద్రిరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన జాగృతి వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాపట్ల వెంకటపతి, పీట్ల ప్రత్యూష్, జయంపు కనకయ్య, ఫ్రాంక్లిన్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ బీమా సహాయం పంపిణీ



**బిట్రగుంట, నవంబరు 24 ప్రభాతవార్త** బోగోలు అరవపాళెంలోని యామార్చి అంతోని కుటుంబ సభ్యులకు గురువారం వైఎస్ఆర్ బీమా పథకం కింద తక్షణ సహాయం పది వేల రూపాయలను మండల వైసిపి యువజన అధ్యక్షులు మేకల శ్రీనివాసులు గురువారం అందించారు. ఇటీవల అంతోని చనిపోవడంతో తక్షణ సహాయంగా త్వరితగతిన కుటుంబ సభ్యులకు అందించడంలో కృషి చేసిన సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ రమ్యను ఆయన అభినందించారు. వైసిపి నాయకులు కందిపాటి ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులు, రైతు సంఘ నాయకులపై దాడి చేసిన వారిని శిక్షించాలి

**కావలి రూరల్, నవంబరు 24 ప్రభాతవార్త** గిరిజనులపైన, రైతు సంఘ నాయకులపైన దాడి చేసిన మూలి వినయరెడ్డి, ఆయన అనుచరులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు పెట్టి శిక్షించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి.మాల్యాద్రి,కావలి మండల కార్యదర్శి యం.రాధాకృష్ణయ్యలు డిమాండ్ చేశారు. శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా ఉదయగిరి మండల పరిధిలోని కొత్తపల్లి సమీపంలో రోడ్డు ప్రక్కన నివాసం వుంటున్న 40 గిరిజన యానాదుల కుటుంబాలు ఇంటి స్థలాలు కొరకు దాత ఇచ్చిన భూమిని చదును చేసుకుంటుండగా ఆ గిరిజనులపై, వారికి అండగా వుంటున్న రైతు సంఘ నాయకులు కాపు వెంకటయ్య. కాశీరెడ్డుపై మూలి వినయ్‌రెడ్డి, వారి అనుచరులు కత్తులు, రాడ్లతో దాడి చేసి దూషించారని తెలిపారు. వెంటనే వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. గిరిజనులకు, రైతు సంఘ నాయకులకు రక్షణ కల్పించాలని వారు కోరారు.

## పక్షవాత బాధితురాలికి నిత్యావసర వస్తువులు, దుప్పట్లు వితరణ




**కావలి రూరల్, నవంబరు 24 ప్రభాతవార్త** కావలి పట్టణం పెంకుల ఫ్యాక్టరీలో గత కొన్ని సంవత్సరాలుగా పక్షవాతంతో బాధపడుతూ మంచానికే పరిమితమైన బంగారమ్మకు స్థానిక వెంగళరావునగర్‌లోని సంయుక్త సేవా సంస్థ ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో గురువారం సంస్థ సభ్యుల సహకారంతో నెలకు సరిపడానిత్యావసర వస్తువులు, బియ్యం, దుప్పట్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా సంస్థ గౌరవస భ్యులు యం.అజిత్‌బాబు, నాగూర్‌బాషాలు మాట్లాడుతూ బంగారమ్మకు పక్షవాతం కారణంగా రెండు కాళ్ళు, ఒక చెయ్యి పనిచేయకుండా మంచానికే పరిమితమైన విషయం తెలిసిన వెంటనే తోచిన సహాయం చేయడం జరిగిందన్నారు. సహాయం చేసిన సంయుక్త సేవా సంస్థ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. సంయుక్త సేవా సంస్థ అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఆదార్ డ్రైవ్‌ను పరిశీలించిన యంపిడిఓ



**కలిగిరి, నవబర్24, ప్రభాతవార్త;** కలిగిరి మండలంలో జరుగుతున్న స్పెషల్ మొబైల్ ఆదార్ డ్రైవ్ కార్యక్రమాన్ని గురువారం యంపిడిఓ కళాదర్‌రావు తనిఖీలు చేశారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని కలిగిరి, వెంకనపాలెం, పాపన మునిలిపాలెం, కుమ్మరకొండూరు తదితర గ్రామాల్లో మొబైల్ ప్రత్యేక ఆదార్ డ్రైవ్ కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని పరిశీలించేందుకు యంపిడిఓ తన శిబ్బందితో గురువారం పర్యటించారు. ఈసందర్భంగా వెంకన పాలెంలో జరుగుతున్న ఆదార్ డ్రైవ్ కార్యక్రమాన్ని పరిశీలించిన పిదప అక్కడి సచివాల శిబ్బందికి తగు సూచనలు అందజేశారు.ఈ సందర్భంగా యంపిడిఓ మాటాల్డుతూ ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకో వాలన్నారు. అదేవిదంగా ఆదార్ కేంద్రానికి వచ్చిన ప్రజలతో శిబ్బంది మర్యాద పూర్వకంగా మెలగాలని వచ్చినవారిని వారి పనులు త్వరిత గతిన చేసి పంపాలన్నారు.ఈ కార్యక్రమంలోకలిగిరి 1,2సచివాలయ శిబ్బంది. కలిగిరి పంచాయితీ కార్యదర్శి చెంచు క్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజిలో పూడికతీత



**ఉదయగిరి నవంబర్ 25 ప్రభాతవార్త** ఉదయగిరి పట్టణంలోని యూనియన్‌రోడు,గండిపాళెం రోడ్డు, సినిమాహాల్ సెంటర్,పలు ప్రాంతాలలో ఇటీవల ఎడతెరప లేకుండా కురిసన వర్షాలకు డ్రైనేజిలో పూడిపోయిన చెత్తను వెలికి తీసే కార్యక్రమాన్ని ఉదయగిరి పంచాయితీ కార్యదర్శి ఆర్ నరసయ్య పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతి ఒక్కరు వ్యక్తి పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రత కూడా పాటించాలని పట్టణ వాసులకు సూచించారు. అంతే కాకుండా ప్రతి రోజు వస్తున్న మున్సిఫాల్టీ కార్మికులకు ఇంట్లో వున్న చెత్తనే విధిగా అందించాలని రోడ్లసైడు ఎక్కడపడితే అక్కడ కుప్పలుగా వేయకూడదని సూచించారు.పూడిక అనంతరం వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ చల్లి శుభ్రపరిచారు.

## పదవతరగతి విద్యార్ధులకు పరీక్షఫీజు వితరణ



జలదంకి,నవంబర్24,ప్రభాతవార్తః జలదంకి మండలం చామదల జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో 2023 మార్చి నెలలో జరిగే పదవతరగతి విద్యార్ధిని,విద్యార్తుకు చెల్లించే పరీక్ష పీజుకు శ్రీకాళహస్తి రాధాకృష్ణ అనే దాత గురువారం 4,600రూపాయలు ప్రధానోపాద్యాయుడు మహమ్మద్ రఫీకి అందజేశాడుఈసందర్భంగా ప్రధానోపాద్యాయుడు మాట్లాడుతు పరీక్షఫీజును సకాలంలో చెల్లించేందుకు సహకరించిన దాత శ్రీకాళహస్తి రాధాకృష్ణను అభినందించారు.ఈకార్యక్రమంలో సీనియర్ ఉపాద్యాయులు ప్రాంక్లిన్, పాల్గొన్నారు.

## భక్తుల ప్రాణాలు కాపాడి కన్నుమూసిన డ్రైవర్



**బిట్రగుంట,నవంబర్24,ప్రభాతవార్తః** బోగోలు మండలం కడ నూతలజాతీయరహదారిపై గురువారం ఓవిషాదసంఘటన చోటు చేసుకుంది.రాజమండ్రికి చెందిన శబరిమలై అయ్యప్పస్వామి భక్తులు శబరిమలైను దర్శించుకొని తిరుగుప్రయాణంలో రాజమండ్రికి బయలుదేరుతుండగ ఓబస్సుడ్రైవర్ తనకు తీవ్రంగా చాతిలో నొప్పి వస్తుందని కడనూతల సమీపంలో జాతీయరహదారి ప్రక్కన బస్సును నిలిపివేసి సీటులో కుప్పకూలిపోయాడు.కొద్దిసేపట్లో అతనిలో చలనంలేకపోవడంతోకుప్పకూలిన డ్రైవర్ మృతిచెందినట్లు భక్తులు గుర్తించారు.సామాచారాన్ని బిట్రగుంట పోలీసులకు తెలియజే యడంతో ఎ.ఎస్.ఐ సుధాకర్‌రెడ్డి సంఘటనాస్తలానికి చేరుకొని ట్రాపిక్‌కు ఇబ్బందిలేకుండా చర్యలు చేపట్టారు.మృతిచెందిన డ్రైవర్ పాటూరు.భాస్కర్ ఎకోడూరు గ్రమం కొత్తపేట మండలం విశాఖపట్నంకు చెందిన వాడుగా వారుగుర్తించి కుటుంభసభ్యులకు సమాచారమందించారు.ఇది ఇలావుండగా బస్సుడ్రైవర్ అనారోగ్యంతో భాధపడుతూకూడా తమ ప్రాణాలు కాపాడినందుకు45మంది ప్రయాణీకులు ఊపిరిపీల్లుకోవడంతోపాటు విచారవధనంతో కన్నీళ్ళుపెట్టుకున్నారు.

## బ్లీచింగ్ ఫ్యాక్టరీతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం



**కోవూరు, నవంబరు24 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు పంచాయతీ కొత్త దళితవాడ సమీపంలో ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన బ్లీచింగ్ ఫ్యాక్టరీ వలన తాము అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆ ప్రాంతానికి సంబంధించిన ప్రజలు గురువారం కోవూరు తహసీల్దార్ ఎం. పద్మజకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బ్లీచింగ్ ఫ్యాక్టరీ వలన అచ్చే పలు విష వాయువుల వలన సమీపంలో ఉన్న తమలపాకు తోటలు పూర్తిగా వాడిపోతున్నాయన్నారు. అదేవిధంగా ఈ వాయువు పీల్చి ఈ కాలుష్య ప్రభావం వలన తమ ప్రాంతంలో అనేక మంది అనారోగ్యపాలు పడుతున్నారన్నారు. ఈ విషయంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించి బ్లీచింగ్ ఫ్యాక్టరీ నుంచి కాలుష్యం రాకుండా తగు చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార ్యక్రమంలో జగన్, పెంచలయ్య, రమణయ్య, వెంకటసుబ్బయ్య, దశరథరామిరెడ్డి, తదితరులు ఉన్నారు.

## మైనారిటీ సంక్షేమం అమలులో దొందు దొందే




**నెల్లూరు టౌన్, నవంబరు 24, ప్రభాతవార్త:** ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ముస్లింలు సాంప్రదాయంగా ధరించే టోపీను నెత్తిన పెట్టుకుని తీరా అధికారంలో వచ్చిన తరువాత అదే టోపీని ముస్లీంల నెత్తిన పెట్టడం రాజకీయ పార్టీలకు ఆనవాయితీగా మారిందని సయ్యద్ సమీ హుస్సేనీ తెలిపారు. ఇండియన్ నేషనల్ లీగ్ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమం కొరకు కృషి చేసింది తామంటే తామే అంటూ రాష్ట్ర అధికార, ప్రతిపక్ష పార్టీలు ప్రకటనలు ఇస్తూ ముస్లిం సమాజాన్ని తాము ఉద్ధరించామని, కాబట్టి మైనార్టీ చాంపియన్లు మేమే అని ఇరు పార్టీలు ప్రకటించుకోవడం హాస్యాస్పదమని ఆయన అన్నారు. గత ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం కోసం ఐదు సంవత్సరాలలో ఖర్చు పెట్టిన మొత్తము కృష్ణ, గోదావరి రెండు పుష్కరాలు సందర్భంగా 12+12 = 24 రోజులకు ఖర్చు పెట్టిన మొత్తంలో సగం వంతు కూడా మైనార్టీ వర్గాలకు ఖర్చు పెట్టి ఉండలేదని దీనిని ఇంకా ముస్లీం సమాజం మరిచిపోలేదని అన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత 2019-20 నుంచి 2022-23 వరకు నాలుగు సంవత్సరాల రాష్ట్ర బడ్జెట్‌గా 9 లక్షల 38 వేల 761 కోట్లుగా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం హజ్ యాత్ర కొరకు సబ్సిడీగా 5 కోట్ల 65 లక్షలు ఇమామ్, మౌజన్ల గౌరవ వేతన పథకంకు 249 కోట్లు అనగా ముస్లింలకు మొత్తం దాదాపు 255 కోట్లు మాత్రమే ప్రత్యేకించి సంక్షేమ పథకాల కింద అందగా ప్రభుత్వం చెబుతున్నట్లు మిగతా అన్ని వర్గాల వారికి ఇచ్చిన నవరత్నాలు పథకాలు ద్వారా మైనార్టీ వర్గాలకు కూడా ఇచ్చారనేది స్పష్టమవుతుందని అన్నారు. గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలకు గాను ఎన్నికల ఐదు నెలల ముందు మైనార్టీలకు మంత్రి పదవితో పాటు శాసనమండలి చైర్మన్‌గా అవకాశం ఇచ్చి మైనార్టీ పక్షపాతిగా చిత్రీకరించేందుకు ప్రయత్నించిన, ముస్లిం సమాజంను ఆకట్టుకోలేకపోయారు. ఈ తరుణంలో వైసిపి అధికారంలోకి వస్తే ముస్లీంల కోసం అల్లావుద్దీన్ అద్భుత దీపం స్థాయిలో ముస్లింల సంక్షేమానికి పాటు పడుతుందని భావించిన ముస్లీం సమాజంకు ఆశించిన స్థాయిలో ఎటువంటి ప్రయోజనం కలగలేదు. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే చట్టసభలలో సంఖ్యాపరంగా అంకెగా ముస్లిం ప్రజా ప్రతినిధులు ఉన్న తమ జాతి ప్రయోజనాల కోసం చేసింది ఏమీ లేదని బహిరంగంగానే విమర్శలు వస్తున్నాయి. ఎవరి జాతి ప్రయోజనాల కోసం వారు పాటు పడుతుంటే ఒక్క ముస్లిం సమాజమే ఆ దిశగా ప్రయత్నం చేయడంలేదని తమ ఆవేదన వ్యక్తపరిచారు. 2002 గోద్రా ఘటన అనంతరం అప్పుడు అధికారంలో ఉన్న టిడిపి ప్రస్తుత ఆంధ్ర రాష్ట్రం నుంచి ముస్లీంకు రాజ్యసభ సభ్యుడిగా అవకాశం కల్పించగా అప్పటి నుంచి ఇప్పటివరకు లోక్‌సభలో కానీ, రాజ్యసభలో కానీ ముస్లీంలకు ఏ రాజకీయ పార్టీ అవకాశం కల్పించకపోవడం రాష్ట్రంలో ముస్లీంల రాజకీయ వెనుకబాటుతనముకు నిదర్శనమని అన్నారు. భారతీయ జనతా పార్టీతో ప్రత్యక్షంగా ఒకరు పరోక్షంగా ఒకరు పొత్తు కోసం పాకులాడుతూ బిజెపి పార్లమెంటులో ప్రవేశపెట్టిన ప్రతి వివాదాస్పద బిల్లుకు పోటాపోటీ పడి మద్ధతు తెలుపుతున్న రాష్ట్ర అధికారి ప్రతిపక్ష పార్టీలు ముస్లిం సంక్షేమ చాంపియన్లు అని ప్రకటించుకుంటే నమ్మే స్థితిలో ముస్లిం సమాజం లేదన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరికి నచ్చిన పార్టీలో వారు ఉండవచ్చు పార్టీ అధినాయకత్వం పట్ల స్వామి భక్తి ఉండడం తప్పు లేదు కానీ అంధ భక్తులుగా కొనసాగడం సరికాదని కావున ముస్లిం సోదరులు ఏ రాజకీయ పార్టీలో ఉన్న తమ జాతి ప్రయోజనం కోసం ఆ పార్టీ అధినాయకత్వాన్ని ప్రశ్నించే స్థాయిలో ఉండాలని ఆయన కోరారు.

## ప్రభుత్వ పథకాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**సైదాపురం, నవంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అందిస్తున్న పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారిణి హైమావతి తెలిపారు. మండల పరిధిలోని చీకవోలు, లింగనపాళెం గ్రామాల్లో ఉన్న రైతు భరోసా కేంద్రాలను గురువారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు అనేక పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందని అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గ్రామాల్లో విధులు నిర్వర్తిస్తున్న వ్యవసాయశాఖ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండా లన్నారు. అనంతరం చీకవోలు గ్రామానికి చెందిన రైతు దాసరిరాజు శంకర్‌రాజు వేసిన మినుము పంటను ఆమె పరిశీలించి ఆ పంటకు లద్దె పురుగు ఉండడం గుర్తించి క్లోరిఫైరిఫోస్ మందును సిఫారసు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఆమె వెంట వ్యవసాయ సహాయకులు, రైతులు ఉన్నారు.

## రైతులు సొసైటీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, నవంబరు24 ప్రభాతవార్త :** రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఇప్పటికే సొసైటీ ద్వారా వారికి రుణాలు ఇవ్వడం జరిగిందని పడుగుపాడు సొసైటీ ఛైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. కోవూరులోని సొసైటీ కార్యాలయంలో గురువారం పాలకమండలి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ ద్వారా రైతులకు స్వల్పకాలిక రుణాలను 8.20 కోట్ల మేర రుణాలు అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఎస్ఏఓ రుణాలు 2.60 కోట్లు వారికి అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా బంగారు రుణాలపై ఇప్పటివరకు 2.20 కోట్ల మేర అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా సొసెటీ ప్రాంగణంలోని బ్యాంకు ఆవరణలో లాకర్ సదుపాయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటివరకు 18 లాకర్లను ఖాతాదారులు తీసుకోవడం జరిగిందన్నారు. పడుగుపాడు సొసైటీ ప్రాంగణంలో 23.75 లక్షల వ్యయంతో 250 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదామును నిర్మిస్తున్నామన్నారు. అదేవిధంగా పాటూరు, పోతిరెడ్డిపాలెం, చెర్లోపాలెం, గుమ్మలదిబ్బ, వేగూరు గ్రామాల్లో ఒక్కొక్కటి 40 లక్షల వ్యయం కాగల గోదాముల నిర్మాణాలను 2 కోట్ల వ్యయంతో చేపడుతున్నట్లు ఈ సందర్భంగా ఆయన వివరించారు. రైతులు సొసైటీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు జనార్ధన్, ప్రసాద్‌లు ఉన్నారు.

## నేడు సెగ్మెంట్ స్థాయి జగనన్న క్రీడా సంబరాలు



**కోవూరు, నవంబరు24 ప్రభాతవార్త :** కోవూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఈ నెల 25వ తేది ఉదయం 9 గంటలకు కోవూరు నియోజకవర్గస్థాయి జగనన్న క్రీడా సంబరాలను నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు గురువారం కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించిన ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీలు ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసుకుని శుక్రవారం చేపట్టబోయే ఈ క్రీడా సంబరాలపై చర్చలు జరిపారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించి 18 సంవత్సరాలు నిండిన స్త్రీ , పురుషులు ఈ వాలీబాల్, కబడ్డీ పోటీలకు అర్హులని, క్రీడా ఎంపికలకు హాజరయ్యే ప్రతి ఒక్కరూ సంబంధిత ధృవపత్రాలతో హాజరు కావాలని క్రీడల ఇన్‌చార్జి బీవీ రమణయ్య ఈ సందర్భంగా తెలియజేశారు. వాలీబాల్ కబడ్డీ పోటీల ఎంపిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో జరుగుతుందని, క్రికెట్ మాత్రం పాలిటెక్నిక్ కళాశాలలో జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు దేవిక, వాసు, రమేష్, కృష్ణమోహన్, శ్రీధర్‌రెడ్డి, అరోరా, ఖాదర్, సురేష్, నాగరాజు, చిట్టి, జాన్సన్, డెలీల,తదితరులు ఉన్నారు.

## ఈ నెల 30న వాహనాల బహిరంగ వేలం



**కోవూరు, నవంబరు24 ప్రభాతవార్త :** కోవూరులోని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో కార్యాలయ ప్రాంగణంలో ఈ నెల 30వ తేది బుధవారం ఉదయం 10.30 గంటలకు వివిధ కంపెనీలకు సంబంధించిన 11 మోటార్ సైకిళ్లను జిలా ఎస్ఈబీ అధికారుల పర్యవేక్షణలో బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని ఎస్ఈబీ ఎస్సై శ్రీధర్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బహిరంగ వేలంలో పాల్గొనదలచిన వారు ఒరిజినల్ ఆధార్ కార్డు, పాన్‌కార్డును తప్పక తీసుకురావాలన్నారు. అదేవిధంగా వేలంపాటలో పాల్గొనే వారు ప్రభుత్వం నిర్ణయించిన ధరలో 10 శాతం దరా వత్తుగా చెల్లించాలన్నారు. వేలంపాటలో పాల్గొని వాహనాన్ని ఎక్కువ ధరకు వాహనాన్ని దక్కించుకున్న వారు ఆ మొత్తాన్ని చలానా కట్టి వాహనాన్ని స్వాధీనం చేసుకోవాలన్నారు. ఒకవేళ అనివార్య కారణాల వలన వేలంపాటను వాయిదా వేసే అధికారం ఆక్షన్ అథారిటీకి ఉందన్నారు. వాహనం దకి ్కంచుకున్న పాటదారుడు పాడిన మొత్తం చలానా కట్టి జీఎస్టీ కూడా ప్రభుత్వం వారికి అదే రోజు చెల్లించాలన్నారు.

## వైభవంగా పూలంగి సేవ



**కోవూరు, నవంబరు24 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయిబాబా మందిరంలో మార్గశిర మాస పాడ్యమి పర్వదిన సందర్భంగా గురువారం స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు జగదష్ స్వామి ఆధ్వర్యంలో అభిషేకపూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నుల పండువగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలు గా మస్తానయ్య, బుజ్జమ్మదంపతులు వ్యవహరించారు. ఆలయ చైర్మన్ పచ్చిపాల సుజాత,ఆలయ ట్రీస్టీపచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, విజయలక్ష్మి దంపతులు , భక్తు లు ఉన్నారు.

## హెల్త్ వర్కర్‌కు మేస్త్రీగా పదోన్నతి



**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 24, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థలో పబ్లిక్ హెల్త్ వర్కర్‌గా విధులు నిర్వర్తిస్తున్న చౌటూరు శ్రీరాములుకు మేస్త్రీగా పదోన్నతి కల్పిస్తూ కమిషనర్ డి.హరిత ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు కమిషనర్ కార్యాలయంలో గురువారం ఉత్తర్వులను కమిషనర్ చేతుల మీదుగా శ్రీరాములు అందుకున్నారు. జారీ చేసిన ఉత్తర్వుల మేరకు సంబంధిత శానిటరీ అధికారి చౌటూరు శ్రీరాములుకు పబ్లిక్ హెల్త్ మేస్త్రీగా విధులు కల్పించవలసిందిగా కమిషనర్ ఆదేశించారు.

## యాంటిబయోటిక్స్ పట్ల జాగ్రత్త వహించాలి



**నెల్లూరు నవంబర్ 24, ప్రభాతవార్త-వైద్యం** యాంటిబయోటిక్ మాత్రలు ఎంతో ప్రమాదకరమని, వాటి జాగ్రత్త వహించాలని నారాయణ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరిప్రసాద్‌రెడ్డి అన్నారు. ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రకటించిన యాంటిమైక్రోబయాల్ వారోత్సవాల ముగింపు సందర్భంగా గురువారం నగరంలోని నారాయణ స్పెషాలిటీ ఆసుపత్రిలో యాంటిబయాటిక్స్ మందులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు, నర్సింగు సిబ్బంది, వైద్య విద్యార్థులు పెద్దసంఖ్యలోఏ ప్రదర్శన చేస్తూ యాంటిబయాటిక్స్ గురించి అవగాహన కల్పించారు. అనంతరం డాక్టర్ హరిప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ నిపుణులైన వైద్యుల సలహా ప్రకారం మాత్రమే యాంటిబయాటిక్స్ కోర్సుగా వాడాలన్నారు. మధ్యలో యాంటిబయాటిక్స్ ఆపడం మంచిది కాదన్నారు. మాత్రలు మింగే ముందు చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తీవ్రమైన రోగి వద్దకు వెళ్ళినప్పుడు మాస్క్ ధరించాలని, శానిటైజర్ వాడాలని వివరించాడు. నారాయణ మెడికల్ డీన్ డాక్టర్ ఎస్పీరావ్ మాట్లాడుతూ కోవిడ్ అనంతరం యాంటిబయాటిక్స్ వాడకం ప్రపంచవ్యాప్తంగా పెరిగిందని, దానిని తగిన మోతాదు, ఎన్నిరోజులు, ఏవ్యాధికి ఏయే యాంటిబయాటిక్స్ వాడాలో తెలియకుండా మందుల దుకాణాల్లో కొనుగోలు చేస్తే దుష్పరిణామాలు ఎదుర్కోవల్సి ఉంటుందన్నారు. ఎవరు కూడా సొంత వైద్యం, శిక్షణ లేని వారి వైద్యం పనికిరాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో నారాయణ ఆసుపత్రి డిప్యూటి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరీష్, డాక్టర్లు జితేంద్ర, నరసింహారెడ్డి, ఆపరేషన్స్ హెడ్ రామారావు, డాక్టర్ ప్రభాకర్, ఆసుపత్రి ఏజీఎం భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరురోడ్డులో వ్యాపారస్తుల ఆందోళన



**బుచ్చి నవంబర్ 25 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం చెన్నూరురోడ్డులో వ్యాపారస్తులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు సెప్టెంబర్ నెలలో ఆక్రమణలు తొలగింపు కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఇంకెంత కాలం చేస్తారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదట రేకులు మాత్రమే తొలగిస్తామని చెప్పి రోజుకొక సర్వే చేసి మా ఇళ్లన్ని పగలగొట్టారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున గుంటలు లోడి వేసినందువల్ల ఇండ్లలోకి కూడా పోలేని పరిస్థితి ఏర్పడందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. చాలిచాలని



రోడ్డులో సెంట్రల్ లైటింగ్ అవసరమా అని వారు ప్రశ్నించారు. గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాల్సింది పోయి చెన్నూరు రోడ్డుకి సెంట్రల్ లైటింగ్ అవసరమా అని వారు ప్రశ్నించారు.

**ప్రోక్లేన్ కాంట్రాక్టర్ మాదవ్‌పై ఆగ్రహం** ప్రోక్లేన్ కాంట్రాక్టర్ మాధవ్ తమను అమర్యాదకరంగా మాట్లాడారని, ఆసలు ఆయన ఎవ్వరని వారు ప్రశ్నించారు. మున్సిఫల్ సిబ్బంది సౌమ్యంగా సమాదానం చెప్పినా మా దవ్ ఇష్టాను సారంగా మాట్లాడారని వారు ఆరోపించారు. ఇప్పటికి ఏమైంది. రేపు విద్యుత్ స్తంబాలు వేసేటప్పుడు మీ వెలివేషన్లన్ని పగలగొడతామని చెప్పడం ఏమిటని వ్యాపారస్తులు ప్రశ్నించారు. చెన్నూరురోడ్డులో బైఠాయించి వ్యాపారస్తులు ఆందోళనకు దిగారు. కొద్దిసేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.

**అందరికి న్యాయం చేస్తాం : కమీషనర్** వ్యాపారస్తులు ఆందోళన చేస్తున్న దగ్గరికి కమీషనర్ చంద్రశేకర్‌రెడ్డి వచ్చి వ్యాపారస్తులతో మాట్లాడారు. విదుృత్ లైన్లు వేసే సమయంలో వెల్‌వేషనలకు ఇబ్బంది లేకుండా చేస్తామని హామి ఇవ్వడంతో వ్యాపారస్తులు ఆందోళన విరమించారు.

## చల్లా సీతయ్యకు నివాళులర్పించిన బియంఆర్



**బిట్రగుంట, నవంబరు 24 ప్రభాతవార్త** బోగోలు మండలం అనంతబొట్లవారికండ్రిక మాజీ సర్పంచ్ చల్లా సీతయ్యకు గురువారం రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీద మస్తాన్‌రావు యాదవ్ ఘనంగా నివాళులర్పించారు. ఇటీవల చల్లా సీతయ్య మృతి చెందడంతో ఆయన ఉత్తరక్రియలలో బీద మస్తాన్‌రావు పాల్గొని చల్లా సీతయ్య చిత్రపటానికి నివాళులర్పించడంతో పాటు వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గ్రామ సర్పంచ్‌గా ఆయన చేసిన సేవలు, ఆయనతో తనకు వున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని భగవంతుడు కల్పించాలని కోరారు. ఆయన వెంట మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, కావలి మాజీ ఎయంసి చైర్మన్ దేవరాల సుబ్రమణ్యం, గ్రామ సర్పంచ్ బత్తల శ్రీనివాసులు, వైసిపి నేతలు పాశం రవీంద్రబాబు, ఎస్.కె.షమీవుల్లా, పాల్గొన్నారు.

## జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్‌గా ఉదయగిరి వాసి



**ఉదయగిరి నవంబర్ 25 ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదయగిరికి చెందిన వైసిపి పార్టీకి అత్యంత విదేయుడుగా ఉంటున్న ముస్లీం మైనార్టీ నాయకుడు గడియాలసి యజ్దానిని వక్స్‌బోర్డు జిల్లా డైరక్టర్‌గా నియమిస్తు రాష్ట్ర వక్స్‌బోర్డు చైర్మన్ ఖాదర్‌భాషా నియమాక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా వక్స్‌బోర్డు డైరక్టర్‌గా బాద్యతలు స్వీకరించిన గడియాల్సి యజ్దాని మాట్లాడుతు నేను ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ కార్యదర్శి శాంతకుమారిలకు ఎంతో రుణపడి వున్నానని చెప్పారు. గత 12 సంవత్సరాలుగా పార్టీకి విదేయుడిగా నమ్మకంతో ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి ఆదేశించిన ప్రతి పనిని చేస్తు వైసిపి ఉదయగిరి నాయకుడుగా ఎదిగేనని తెలిపారు. పార్టీకి తాను చేస్తున్న సేవలు గుర్తించి జిల్లా స్థాయి పదవి ఇప్పించడం ద్వారా ముస్లీం మైనార్టీ వర్గాల మీద ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేకర్‌రెడ్డి చూపుతున్న ప్రేమ అమోఘమని తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత మైనార్టీలకు ఉపముఖ్యమంత్రి పదవి నుండి కార్పోరేషన్ డైరక్టర్ లాంటి అనేక పదవులు కట్టబెట్టి ముస్లీం వర్గాల ఉన్నత కోసం ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. గడియాల్సి యజ్దానికి పదవి లభించడం పట్ల ఎంపిటిసి పెద్దమస్తాని యజ్దాని, ఉపసర్పంచ్ ముత్తూజా హుసేన్ గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు, ముస్లీం మత పెద్దలు హర్షం వ్యక్తం చేశారు.

## బోగోలులో బీద మస్తాన్‌రావు ఆత్మీయ పలకరింపులు



**బిట్రగుంట, నవంబరు 24 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలులో గురువారం రాజ్యసభ్యులుగా డాక్టర్ బీద మస్తాన్‌రావు యాదవ్ ఎంపికైన తర్వాత తొలిసారిగా అడుగుపెడుతూ ఆయన ఆత్మీయులతో పలకరించి సరదాగా తేనీరు సేవించారు. ప్రతి ఒక్కర్ని పలకరిస్తూ వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. టిడిపిని వీడి వైసిపి చేరిన తర్వాత రాజ్యసభ్యుడై తనతో పాటు టిడిపి నుండి వైసిపిలో చేరిన వారిని ఆయన ప్రత్యేకంగా పలకరించారు. త్వరలో బిట్రగుంటకు వచ్చి అందరిని కలుస్తానని యాధృచ్ఛికంగా ఇక్కడ కార్యక్రమానికి హాజరుకావాల్సి వచ్చిందని విలేకర్లకు తెలిపారు. మిమ్మల్ని వైసిపి రీజినల్ కోఆర్డినేటర్‌గా బాపట్ల పార్లమెంటు నియోజకవర్గానికి నియమించారని అడుగగా నేనూ ఆ విషయాన్ని పత్రికలో చూశానని త్వరలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలుపుతానన్నారు. బియంఆర్‌ని కలిసిన వారిలో మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, పిన్నిబోయిన సుధాకర్, అద్భుత్‌రాజ్(మాకా), ఎస్.కె.షమీవుల్లా, తదితరులు వున్నారు.

## కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరుని కలిసిన పేర్నాటి



**కావలి, నవంబరు 24 ప్రభాతవార్త** వైసిపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి కావలి మాజీ ఎమ్మెల్యే, వైసిపి రాజకీయ వ్యవహారాల రాష్ట్ర కమిటీ సభ్యులు వంటేరు వేణుగోపాల్‌రెడ్డిని కలిశారు. గురువారం నెల్లూరులో వంటేరుని ఆయన కలిసి విజయానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ నేతలు ఇద్దరు కొంతసేపు ముచ్చటించుకున్నారు.

## మేకపాటికి ఘన స్వాగతం పలికిన ప్రజలు



**ఉదయగిరి నవంబర్ 25 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలో శకునాలపల్లి పంచాయితీలోని కుర్రపల్లి బిసి కాలనీ, బోడబండ ఎస్‌సి కాలనీ, శకునాల పల్లి గ్రామాలలో శకునాలపల్లి సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్లురెడ్డి ఆద్వర్యంలో గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గురువారం ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి శాంతికుమారి విస్తృత పర్యటన నిర్వహించారు. మేకపాటి గడపగడపకు తిరుగుతు ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలను అడిగి తెలసుకున్నారు. పలు గ్రామాలలో పలు సమస్యలు వారి దృష్టికి తీసుకొని రాగా వాటిని వెంటనే పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమానికి మహిళలు పెద్ద ఎత్తున హాజరై ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేకర్‌రెడ్డికి దారుల వెంట పూలు చల్లుతు ఘనంగా ఆయనను గ్రామాలలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమానికి పార్టీ నాయకులు, అభిమానులు, అధికారులు, మండల కన్వీనర్ అక్కి బాస్కర్‌రెడ్డి, పుల్లాయపల్లి సర్పంచ్ కల్లూరు శ్యామాల దేవి, కృష్ణారెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అల్లూరులో గడపగడపకు మన ప్రభుత్వం



**అల్లూరు, నవంబరు 24 ప్రభాతవార్త** అల్లూరు ఆర్‌డిఆర్ కాలనీలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో గురువారం కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, నెల్లూరు నుడా చైర్మన్ ముక్కాల ద్వారాకానాథ్‌లు పాల్గొన్నారు. వైఎస్ జగనన్న ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇంటింటికి చేరుతున్నాయా లేదా అని లబ్దిదారులను అడిగి తెలుసుకొని కరపత్రాల ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తుంటే ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు ఆ పథకాలను ఎలా అడ్డుకోవాలని ఆలోచిస్తున్నాడని విమర్శించారు. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందజేయడం జగనన్న లక్ష్యమని ఆయన తెలిపారు. ద్వారకానాథ్ మాట్లాడుతూ స్థానిక ప్రజలు ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొంటున్న గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ముగ్గులు వేసి హారతులు పట్టి పూలతో స్వాగతం చెబుతుండటం చూస్తుంటే అందుకు ప్రజలకు అందిస్తున్న పథకాలే నిదర్శనమన్నారు. రాబోవు రోజులలో తిరిగి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని ఎమ్మెల్యేగా ఎన్నుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లూరు ఇన్‌చార్జ్ తహశీల్దార్ చెంచయ్య, కమిషనర్ పణికుమార్, ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, వైసిపి మండల ప్రధాన కార్యదర్శి సామంతుల సురేష్‌రెడ్డి, కోడూరు సాధక్‌రెడ్డి, మేడా కృష్ణారెడ్డి, దైవాదీనం, ఉస్మాన్ షరీఫ్, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, పెనుబోలు సుధీర్‌రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## వ్యవసాయ సంచాలకులతో సమావేశమైన ఎడిఎ కన్నయ్య

**అల్లూరు, నవంబరు 24 ప్రభాతవార్త** అల్లూరు మండల వ్యవసాయ కార్యాలయంలో గురువారం వ్యవసాయ సంచాలకుల సమావేశంలో కావలి ఎడిఎ కన్నయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో వున్న ఈకెవైసిని త్వరితగతిన పూర్తి చేయాలని, మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో రైతులకు ఎరువులు అందుబాటులో వుంచాలన్నారు. రైతు భరోసా పథకం గ్రీవెన్స్‌లు నెలాఖరులగా పూర్తి చేయాలని కోరారు. నవంబరు, డిసెంబరు నెలలో వర్షాలు ఎక్కువ వచ్చే అవకాశం వున్నందున రైతులకు అందుబాటులో వుండి ఎలాంటి పంట నష్టం జరగకుండా తగు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. రబీలో ఎటువంటి తప్పులు దొర్లకుండా రైతుల పంట వివరాలు సర్వే నెంబరు ప్రకారం నమోదు చేసుకొని పంట నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయాధికారి పి.వేణు గోపాలరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## జిల్లా వక్ఫ్‌బోర్డు సభ్యులుగా దస్తగిరి బాషా



**కావలి, నవంబరు 24 ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా వక్ఫ్‌బోర్డు సభ్యులుగా నియమితులైన సయ్యద్ దస్తగిరి బాషాకు కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. గురువారం కావలి ఎమ్మెల్యే నివాసంలో ముస్లిం నేతల సమక్షంలో దస్తగిరి బాషాను అభినందించి ఎమ్మెల్యే నియామక ఉత్తర్వులు అందజేశారు. అనంతరం దస్తగిరి బాషాను మైనార్టీ నాయకులు సన్మానించారు. ముస్లిం మైనార్టీ నాయకులు ఖమర్‌బాబు, అన్వర్, రఫీ, పఠాన్ నవాజ్‌ఖాన్, షమా రహీంబేగం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతుల్లో అవగాహన పెంచాలి



**కోవూరు, నవంబరు24 ప్రభాతవార్త :** వ్యవసాయంలో వస్తున్న నూతన మార్పులతో పాటు ప్రకృతి వ్యవసాయంపై రైతుల్లో మరింత అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ డి. మాలకొండయ్య తెలియజేశారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశంలో ఆయన ఆధ్వర్యంలో కోవూరు డివిజన్‌కు సంబంధించిన ఐదు మండలాల సిబ్బందికి ప్రత్యేక అవగాహన సదస్సు చేపట్టారు. ఈ సందర్భంగా కోవూరు డివిజన్ ఎల్‌టీ పి. పుష్పరాజ్యం మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంపై రైతులకు వివరించడమే కాకుండా వాటి వలన ఏయే ఉపయోగాలు ఉన్నాయో వారికి అర్థమయ్యే రీతిలో వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలకు మార్కెట్‌లో డిమాండ్ కూడా ఎక్కువగా ఉందన్నారు. ఈ ప్రకృతి వ్యవసాయం చేసేందుకు అవసరమైన ఘన జీవామృతం కషాయం, ద్రవ జీవామృతం కిట్లను రైతులకు అందుబాటులో ఉంచేలా చొరవ తీసుకోవాలన్నారు. రైతులు కూడా ప్రకృతి వ్యవసాయం వలన ఎటువంటి ప్రయోజనాలు ఉన్నాయో పూర్తిగా అవగాహన చేసుకుని దీనిపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాలకు సంబంధించిన ఎల్‌టీలు ఉన్నారు.

## వై.సి.పినేతను పరామర్శించిన వంటేరు



**వరికుంటపాడు, నవంబర్24, ప్రభాతవార్త:** మండలంలోని జడదేవి గ్రామ పంచాయతి మాజీ సర్పంచ్ కుందూరు. మాలకొండయ్య అనారోగ్యంతో మృతిచెందగ గురు వారం జరిగిన ఉత్తరక్రియలు సందర్భంగా కావలి మాజీ శాసనసభ్యులు వంటేరు వేణుగోపాలరెడ్డి హాజరై ఆకుటుంభ సభ్యులను పరామర్శించారు. మాలకొండయ్య కుమారుడు కుందూరు కొండయ్య ప్రస్తుతం ఎం.పి.టి.సి సభ్యులు కోడలు కుందూరు రమణమ్మను కలసి ప్రగాడ సంతాపాన్ని తెలిపారు. ఈసందర్భంగా వంటేరు మాట్లాడుతూ మంచితనానికి మారుపేరుగ నిలిచి అందరి హృదయాలలో సుస్థిరస్తానం సంపాదించుకున్న నాయకులలో మాల కొండయ్య ఒకరని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం కుందూరు. మాలకొండయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎ.ఎమ్.సి చైర్మన్ షేక్ అలీఅహమద్, వింజమూరు జట్.పి.టి.సి సభ్యుడు గణపం బాలకృష్ణారెడ్డి, వరికుటపాడు మాజీ సొసైటి అధ్యక్షుడు గుంటుపల్లి. రామాంజనేయులు, మాజీ మండల కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు, మాజీ సొసైటి డైరెక్టర్ జక్కం శ్రీనివాసులరెడ్డి, మాజీ బూత్ కన్వీనర్ మాగంటి శ్రీనివాసులు, మాజీ ఎ.ఎమ్.సి డైరెక్టర్ దాసరి ఎర్రా ఓబయ్య, సర్పంచ్‌లు కుమ్మిత ప్రతాప్‌రెడ్డి, ప్రభకర్‌రెడ్డి, వై.సి.పి నేతలు గవదకట్ల మల్లికార్జున, బొల్లా మురళి, హైమారావు, వెంకటరత్నం, ఆవులయ్య, అబుసలామ్, వెంకటేశ్వరరెడ్డి, మల్లికార్జున, గుర్రం వెంకటేశ్వర్లు, నాగరాజు, మార్కండేయులు, జయపాల్, చాంద్‌భాష, వెంగళ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## గృహనిర్మాణాల పరిశీలన



**వింజమూరు, నవంబర్ 24 ప్రభాతవార్త:** వింజ మూరు మం డలంలో పిఎంఎవైజి పథకం కింద మంజూరైన గృహ నిర్మాణాలను కావలి హౌసింగ్ ఇఇ డి.రంగ వరప్రసాద్, సబ్‌డివిజన్ డిఇ శ్రీనివాసులు గృహాలను పరిశీలించారు. గురువారం కాటేపల్లి, ఎ.కిస్తీపురం, బుక్కాపురం పంచాయతీల పరిధిలో మంజూరైన గృహాల లబ్ధిదారులను కలిసి నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు. అలాగే ఇప్పటికే నిర్మాణంలో ఉన్న పలు గృహాలను పరిశీలించి లబ్ధిదారులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. హౌసింగ్ ఎఇ మహేష్, వర్క్ఇన్స్‌పెక్టర్ సందీప్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## విషాహారం తిని గోమాత మృతి



**కావలి, నవంబరు 24 ప్రభాతవార్త** కావలి పట్టణంలో ఓ గోమాత విషాహారం తిని ట్రంకురోడ్డులో విలవిలలాడిన సంఘటన అందరిని కలిచివేసింది. గురువారం కావలి పట్టణ జెండా చెట్టు సెంటర్‌లో ఈ గోమాత రోడ్డు మీద పడిపోయి అస్వస్థతకు గురై విలవిలలాడింది. దీంతో స్థానికులు స్పందించి వివిధ శాఖల అధికారులకు, పశుసంవర్ధక శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. పశుసంవర్ధక శాఖ అంబులెన్స్ సకాలంలో రాకపోవడంతో గోమాత మృతి చెందిందని స్థానికులు డ్రైవర్‌తో ఘర్షణ పడ్డారు. దీంతో ఆ ప్రాంతం కొంత ఉద్రిక్తత వాతావరణం నెలకొనింది. మృతి చెందిన గోమాతను పశుసంవర్ధక శాఖ సిబ్బంది పోస్టు మార్టమ్ చేసేందుకు తీసుకెళ్లారు. స్థానిక పాతవూరు సమీపంలో వున్న కామాటి వారి వీధి పక్కన ఎలుకలకు ఉపయోగించిన విష ఆహార పదార్థాలను గోమాత తినడంతో మృతి చెందిందని స్థానికులు చెబుతున్నారు. పట్టణంలోని ట్రంకురోడ్డులో, పురవీధులలో తిరుగుతున్న గోవులను గోశాలకు తరలించి మున్సిపల్ అధికారులు కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## విపత్తుల సమయంలో విద్యార్థులు సేవలో పాల్గొనాలి



**కావలి, నవంబరు 24 ప్రభాతవార్త** ప్రకృతి విపత్తుల సమయంలో స్వచ్ఛందంగా సేవ చేసేందుకు విద్యార్థులు ముందుకు రావాలని నెహ్రూ యువ కేంద్రం యూత్ అధికారి ఎ.మహేంద్రారెడ్డి తెలిపారు. కావలి ఎంఎస్‌ఆర్ డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో గురువారం వాలంటీర్ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రకృతి విపత్తుల సమయంలో సేవ చేసేందుకు విద్యార్థులు ముందుకు వచ్చి పేర్లు నమోదు చేసుకోవాలని తెలి పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సం యుక్తంగా నిర్వహించే సేవా కార్యక్రమాలలో పాల్గొని సేవ చేసేందుకు పేర్లు నమోదు చేసుకున్న విద్యార్థుల్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఉమ, వైస్ ప్రిన్సిపాల్ కిరణ్, యువ కేంద్రం వాలంటీర్ డి.రమేష్‌బాబు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పాఠశాలలో ఆధార్ సెంటర్ ఏర్పాటు



**బుచ్చి నవంబర్ 25 ప్రభాతవార్త** ప్రజల అందరికి ఆధార్ సెంటర్ ఏర్పాటు చేసి వారికి అన్ని విధాల తక్కువ ఖర్చుతో ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ నరసంహారావు తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం లోని శ్రీవివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈకార్యక్రమం జిల్లా కలెక్టం, ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి ఆదేశాను సారం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెంలోని రూరల్ పరిధిలో ఉన్న అన్ని పాఠశాలలో విద్యార్థుల కు ఆధార్‌కార్డు కొత్తవి తీయించడం, అప్‌డేట్ చేయిస్తున్నట్లు తెలిపారు. దీని వల్ల ప్రజలకు కూడా అక్కడ, అక్కడ తిరగకుండా ఎంతో ఉపయోగవడంతుందని ఆయన తెలిపారు. ఈ ఆధార్ సెంటర్‌లు నచివాలయాలలో కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు, విద్యార్థులు న్నారు.


వార్త
రిపోర్టర్స్ కావలెను
తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు నగరంలో... నెల్లూరు క్రైమ్, సంతపేట, దర్గామిట్ట, బారకాసు, కొండాపురం మండలంకు విలేకర్లు కావలెను.
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
వార్త కార్యాలయం, ఎ.కె.నగర్, ఇండస్ట్రీయల్ ఎస్టేట్, నెల్లూరు.
ఫోన్: 7675867756, 9347112031